జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | బుధవారం 23 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 238 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 | సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 | చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com






# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల ఆందోళన

## . . . ప్రతి నెల 5వ తేదిలోపు వేతనాలు ఇవ్వాలి

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**

నిజామాబాద్ మున్సిపల్ కార్పరేషన్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు ప్రతి నెల 5 వ తేదీ లోపు ఇవ్వాలని, ఎస్ డబ్ల్యూజీ గ్రూపులు కాకుండా కార్పొరేషనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకపోవడంతో మంగళవారం కార్పొరేషన్ ఎదుట తెలంగాణ జేఏసీ కమిటీ, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, వాటర్ సెక్షన్ కార్మికులు, వీధి లైట్ల ఎలక్ట్రిషియన్ గా విధులు నిర్వహిస్తున్నవందల మంది ఉద్యోగులు విధులకు హాజరుకాకపోవడంతో కార్పొరేషన్ లో పారిశుద్ధ్య పనులు, నీటి సరఫరా, వీధి లైట్ల పై ప్రభావం పడింది. కార్పొరేషన్ లో రెగ్యులర్ ఉద్యోగులు మినహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళనకు దిగడంతో జరిగిన నష్టంపై నివారణ చర్యలకు సిద్ధమైంది. కార్పొరేషన్ ఉద్యోగులు ధర్నాచౌక్ లో ఆందోళనకు దిగడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనకు మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మద్దతు తెలిపారు. ధర్నాచౌక్ లో ఆందోళనకారులను కలిసి బీఆర్ఎస్ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ హయంలో పారిశుద్ధ్య కార్మికుల - మిగతా 2లో

# యువత భక్తితో పాటు చదువుల్లో రాణించాలి

## పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్‌రెడ్డి



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

యువత భక్తి భావంతో పాటు విద్యకు ప్రాధాన్యతనిస్తూ చదువుల్లో రాణించాలని పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి మండలం అడ్లూర్ గ్రామంలో ఇండియన్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్‌రెడ్డి, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్‌గౌడ్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ ముఖ్య అతిథులుగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా గూడెం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ - మిగతా 2లో

# మత్తు పదార్థాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు



## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

# ప్రయాణికుల అవస్థలు



## నలువైపులా నరక దారులు

నిజామాబాద్ నగరానికి వ్యవసాయంతోపాటు వివిధ రంగాల్లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వివిధ పనుల నిమిత్తం నిత్యం 20 వేల మందికి పైగా జనం నగరానికి నాలుగు వైపుల నుంచి రాకపోకలు సాగిస్తారు. వీరికి నగర శివారు ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న రోడ్లు స్వాగతం పలుకుతున్నాయి. నిజామాబాద్ – డిచ్‌పల్లి రోడ్డులో నిత్యం 4–5 వేల మంది కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లాలోని మారుమూల మండలం సిరికొండతోపాటు కామారెడ్డి, హైదరాబాద్ నుంచి వచ్చి వెళ్లేవారికి ఇదే ప్రధాన మార్గం. నగర శివారు మాధవనగర్ రైల్వేగేటు వద్ద నాలుగేళ్లుగా ఆర్వోబీ నిర్మాణం కొనసాగుతోంది. ఇక్కడ సర్వీసు రోడ్లపై భారీ గుంతలతో ప్రయాణికులు నిత్యం నరకం చూస్తున్నారు. కొంతమంది బైపాస్ రోడ్డు మీదుగా నగరంలోకి వెళ్తుండగా.. అక్కడక్కడ ఏర్పడిన గుంతలతో ఇబ్బందులు తప్పడం లేదు. దీనికితోడు బైపాస్‌లో డివైడర్, సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

# ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మండలం నర్సంపల్లి గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన తీరును పరిశీలించిన కలెక్టర్, ఇంటి లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా అందిన సహాయం, ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణ సమయంలో ఎదురైన ఇబ్బందులు, ప్రభుత్వం నుంచి అందిన ప్రోత్సాహం తదితర అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో హెప్సిబా రాణి, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ రవి, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులు, గర్భిణీల ఆరోగ్యమే లక్ష్యం



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 22** ఇందల్వాయి: మండలంలోని ఇందల్వాయి తండా గ్రామపంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ జమున, గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ శారద ఆధ్వర్యంలో అన్నప్రసన్న, అక్షరాభ్యాసం, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేయడం, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన ఆహారం అందించడం, విద్యపై చిన్నారుల్లో ఆసక్తిని పెంపొందించడం కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సరైన సమయంలో పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ జమున మాట్లాడుతూ పిల్లలకు పాలు, గుడ్లు, ఆకుకూరలు తదితర పోషకాహారం అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు కూడా సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## రావుట్ల గ్రామంలో అంతిమయాత్రలో పాల్గొన్న బి ఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని రావుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ కోడిగెల రాజ్ కుమార్ తాత మరణించడంతో ఆయన అంతిమయాత్రలో బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ బాజిరెడ్డి జగన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాడే మోసి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సర్పంచ్ రాజ్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ దుఃఖ సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు ఈ కార్యక్రమంలో సిరికొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష



**ఇందల్వాయి, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి ):** మద్యం తాగి వాహనం నడిపిన ఒక వ్యక్తికి కోర్టు ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ఇందల్వాయి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. సుమలత తెలిపారు. ఎస్ఐ సుమలత తెలిపిన వివరాల ప్రకారం... వారం రోజుల క్రితం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీల్లో ధర్పల్లి మండలనికి చెందిన షేక్ బాసిత్ (21, వృత్తి: కూలి) మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు, మంగళవారం నిజామాబాద్‌లోని స్పెషల్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ బాలరాజు గారు నిందితుడికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఫ్రంట్ లైన్ వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని శోభాయాత్ర



**ఇందల్వాయి, సెప్టెంబర్ 22,(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలోని స్థానిక ఫ్రంట్ లైన్ వారియర్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి శోభాయాత్ర భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడాలనే సత్సంకల్పంతో ప్రతిష్టించిన మట్టి వినాయకుడికి ప్రతినిత్యం ప్రత్యేక పూజలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించిన యూత్ సభ్యులు, తుది రోజున శోభాయాత్రను అంగరంగ వైభవంగా చేపట్టారు. ఈ శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డప్పు చప్పుళ్లు, సన్నాయి మేళాలు, సాంప్రదాయ వాయిద్యాల మోతలు భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. యువకులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తిపరవశంతో నృత్యాలు చేస్తూ, "గణపతి బప్పా మోరియా.. మంగళ మూర్తి మోరియా" అంటూ చేసిన నినాదాలతో గ్రామం మారుమోగింది. దారిపొడవునా మహిళలు స్వామివారికి మంగళ హారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల ప్రకృతికి కలిగే హానిని నివారించి, పర్యావరణాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే తమ ఫ్రంట్ లైన్ వారియర్స్ యూత్ తరపున మట్టి వినాయకుడిని ప్రతిష్టించామని తెలిపారు. భావి తరాలకు పర్యావరణ స్పృహ కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం స్థానిక జలశయంలో శాస్త్రోక్తంగా విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల ఆందోళన

-మొదటిపేజీ తరువాయి

నియామకాలు జరిగాయని, వారికి ఉపాధి కల్పించడంతో పాటు ప్రతి నెల 5లోపు వేతనాలు చెల్లించడం జరిగిందని గుర్తు చేశారు. కార్పొరేషన్ ఉద్యోగులకు కనీసం 5లోపు వేతనాలు చెల్లించలేని దుస్థితిలో ఉందని అన్నారు. కార్పొరేషనే ఉద్యోగులకు వేతనాలు చెల్లించే వరకు వారికి సంపూర్ణంగా మద్దతు ఇస్తామని ప్రకటించారు.

## నగరంలో వినాయక నిమజ్జనంకు ట్రాఫిక్ డైవర్షన్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ నగరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెలకొల్పిన గణేష్ ప్రతిమల నిమజ్జనం సందర్భంగా ఈ నెల 24 నుంచి 26వ తేది వరకు ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాహనాలను దారి మళ్ళీస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుంచి నిజామాబాద్ వచ్చి వెళ్లే వాహనాలు, ఆర్టీసీ బస్సులు ముఖ్యంగా మాధవ నగర్ బైపాస్,కంటేశ్వర్ బైపాస్,రైల్వే అండర్ పాస్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ గుండా ఆర్టీసీ బస్టాండ్ చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బోధన్ వచ్చి వెళ్లే వాహనాలు, ఆర్టీసీ బస్సులు,అర్షపల్లి చౌరస్తాలో ఎడమవైపు తిరిగి, బైపాస్ గుండా ప్రయాణిస్తూ కొత్త కలెక్టరేట్,కంటేశ్వర్ బైపాస్,రైల్వే అండర్ పాస్,ఎన్టీఆర్ చౌరస్తా నుండి బస్టాండ్ చేరుకోవాలని తిరిగి ఇదే దారిలో బోధన్ కు వెళ్లాలన్నారు. ఆర్మూర్ వైపు నుండి నిజామాబాద్ బస్టాండ్, ఇతర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాలు కంటేశ్వర్ బైపాస్ చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి నేరుగా రైల్వే అండర్ పాస్, ఎన్టీఆర్ టీ జంక్షన్ వద్ద కుడి వైపుకు తిరిగి, రైల్వే స్టేషన్ ముందరి నుండి బస్టాండ్ చేరుకోవాలని, ఇదే దారిని ఉపయోగిస్తూ ఆర్మూర్ వైపు తిరిగి వెళ్ళవచ్చన్నారు. బాన్సువాడ, వర్ని వైపు నుంచి వచ్చి వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు నిజామాబాద్ లోని వర్ని చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి కుడి వైపుకు తిరిగి ఆర్.ఆర్ చౌరస్తా గుండా పులాంగ్ చౌరస్తా, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా, కోర్ట్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ ముందర నుండి బస్టాండ్ చేరుకోవాలని, ఇదే దారిని ఉపయోగించి తిరిగి వెళ్లాలని సూచించారు. భారీ వాహనాలు ఎట్టి పరిస్థితిలో 24వ తారీకు ఉదయం 11 గంటల నుండి 26వ ఉదయం 11 గంటల వరకు నగరంలో ప్రవేశించరాదన్నారు. కంటేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఎత్తు ముఖ్యంగా రైల్వే అండర్ పాస్ యొక్క ఎత్తు రోడ్డు నుండి 13 ఫీట్లు ఉన్నందున, ఇట్టి విషయాన్ని గమనించి 13 ఫీట్ల లోపల, ఉండే గణపతి విగ్రహాలు మాత్రమే కంటేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఉపయోగించా లన్నారు. అదేవిధంగా 13 ఫీట్లు మించిన గణపతి విగ్రహాలు, 13 ఫీట్లు మించిన గణపతి విగ్రహాలు ముఖ్య శోభాయాత్ర అనగా రథము వెళ్ళిన తరువాత రైల్వే ఫ్లైఓవర్ను ఉపయోగించుకొని వెళ్లాలన్నారు. పట్టణ ప్రజలు విషయాన్ని గమనిస్తూ ప్రయాణాలు కొనసాగించాలని సీపీ సాయి చైతన్య విజ్ఞప్తి చేశారు.

## పీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన నగేష్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ రెండు సంవత్సరాల పదవి పూర్తి చేసుకున్నసందర్భంగా నిజామాబాద్ డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి సన్మానించి సత్కరించారు. మంగళవారం మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహ సొసైటీలో మానసిక వికలాంగుల తల్లిదండ్రులతో సమావేశం




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** మానసిక దివ్యాంగులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందని, వారు సరియైన దిశలో పిల్లల కోసం సమయాన్ని కేటాయించినట్లయితే వారిని ఉపయోగకర పౌరులుగా మార్చడానికి అవకాశం ఉంటుందని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ అన్నారు. మంగళవారం నగరంలోని మారుతినగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ లో మానసిక దివ్యాంగుల పాఠశాల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ ముఖ్య అతిథిగా హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. మానసిక దివ్యాంగులు తల్లిదండ్రులకు దేవుడిచ్చిన ప్రసాదమని వారిని జాగ్రత్తగా పెంచి, ఉపయోగకర పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ప్రతి తల్లిదండ్రులు వారి దివ్యాంగ పిల్లల సమస్యలను గుర్తించి వాటిని క్రమ పద్ధతిలో ఒక పేపర్ పై రాసుకొని వాటిలో చిన్న సమస్యలను ముందుగా తీసుకొని ఆ సమస్యలను దూరం చేయడంలో వారికి కావలసిన సహాయాన్ని అందించాలని దీనివల్ల పిల్లల్లో ప్రవర్తన పరమైన సమస్యలు దూరం అవుతాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క తల్లి వారి దివ్యాంగ పిల్లల కొరకు ఏబీసీ పాటర్న్ లో ప్రవర్తనను మార్చవచ్చని పిల్లవాడు ప్రవర్తన కంటే ముందు జరిగిన అంశాలను, ప్రవర్తన తర్వాత జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని పిల్లలను పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల కోసం అందిస్తున్న సేవలను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఏర్పాటు చేయవలసిన లోకల్ ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో మానసిక దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు పని చేస్తుందని తెలిపారు. పాత కమిటీలో బాబా గౌడ్ చైర్మన్ గా, జగదంబరావు వైస్ చైర్మన్ గా ఎన్. లక్ష్మి టీచర్ కన్వీనర్ గా, పేరెంట్స్ సూర్య ప్రకాష్, ఆస్మాలు కమిటీ సభ్యులుగా ఉన్నారు. వీరి పదవీకాలం నూతన కమిటీ సభ్యులుగా బ్రహ్మానంద రెడ్డి చైర్మన్ గా, రామ్ సుజన్ వైస్ చైర్మన్ గా, ఇంద్రాణి టీచర్ కన్వీనర్ గా, పేరెంట్స్ భాగ్యలక్ష్మి, బ్రహ్మయ్యలు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు,

## టెండర్లు ముగియడంతో రోడ్డున పడే పరిస్థితి

### అప్పులు చేసి షాపులు నిర్వహించాం.. కొత్త టెండర్ల కోసం ఎదురుచూపులు

### అధికారులను ఆశ్రయించినా ఫలితం లేదంటున్న షాపు యజమానులు




ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 22 ఇందల్వాయి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో షాపులను టెండర్ల ద్వారా తీసుకుని జీవనోపాధి కొనసాగిస్తున్న పలువురు షాపు యజమానులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ షాపుల టెండర్ గడువు ముగియడంతో తిరిగి టెండర్లు నిర్వహించాలని అధికారులను కోరుతున్నప్పటికీ స్పష్టమైన హామీ లభించడం లేదని వారు వాపోతున్నారు. బస్టాండ్‌లో షాపులను నమ్ముకుని వేలాది రూపాయలు అప్పులు చేసి వ్యాపారాలు ఏర్పాటు చేసుకున్నామని, ప్రస్తుతం టెండర్ గడువు ముగియడంతో తమ జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని షాపు యజమానులు పేర్కొన్నారు. ఒకవైపు అప్పుల భారం, మరోవైపు కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. టెండర్లు నిర్వహించాలని బస్టాండ్ అధికారులను సంప్రదించగా, ఈ విషయం తమ పరిధిలో లేదని, ఉన్నతాధికారుల నిర్ణయం మేరకే చర్యలు ఉంటాయని ఆర్ఎం తెలిపినట్లు షాపు యజమానులు చెబుతున్నారు. దీంతో సమస్య పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కూడా కలిసి తమ సమస్యను వివరించినప్పటికీ ఇప్పటివరకు తమకు పరిష్కారం లభించలేదని వారు తెలిపారు. తమ పరిస్థితిని ప్రభుత్వం, సంబంధిత ఆర్టీసీ ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకుని బస్టాండ్ షాపుల విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని షాపు యజమానులు కోరుతున్నారు. టెండర్లు నిర్వహించి తమకు మరోసారి అవకాశం కల్పిస్తే అప్పుల భారంతో పాటు కుటుంబ పోషణ సమస్యల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఇందల్వాయి వంటి మండల కేంద్రాల్లో బస్టాండ్ షాపులను ఆధారంగా చేసుకుని జీవిస్తున్న అనేక కుటుంబాలు ఉన్నాయని,

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేత

### సొంత ఖర్చులతో అందించిన వీసీ వైస్ చైర్మన్ బాగిర్తి నారాయణ

### అభినందించిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 22** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో వీ డిసి వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్న బాగిర్తి నారాయణ విద్యార్థులకు అండగా నిలిచారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ డ్రెస్‌లను కొనుగోలు చేసి అందజేశారు. విద్యార్థులకు తనవంతుగా ఏదో ఒక విధంగా సహకరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు బాగిర్తి నారాయణ తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటూ శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు సొంత ఖర్చులతో స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించిన బాగిర్తి నారాయణను గ్రామస్తులు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఆయన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థుల అభివృద్ధికి దాతలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. పిల్లలకు అవసరమైన సమయంలో చేయూత అందిస్తే వారు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో మరింత ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి గ్రామస్థుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ముందుకు వచ్చి సొంత ఖర్చుతో స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించిన బాగిర్తి నారాయణను పలువురు అభినందించారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన తాళ్ల రామడుగు వడ్డెర కాలనీవాసులు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని తాళ్ల రామడుగు గ్రామంలోని వడ్డెరకాలనివాసులు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సహకారంతో నిజామాబాద్ రూలర్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు సందర్భంగా ఎమ్మెల్యేకు తమ కాలనీలో ప్రైమరీ స్కూలుకు ప్రహరీ కూడా, నూతన సంఘం భవనం మరియు కాలనీలో డ్రైనేజీలకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారని దీనికి సహకరించిన డిసిసి ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బోదాసు పేతురు, వార్డ్ మెంబర్ రాజు, రవి, లారీ నర్సయ్య, మహిపాల్, లింబాద్రి, శేఖర్, సాయిలు, రవి, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు

# విధుల్లో నిర్లక్ష్యం వద్దు మన్య ప్రాణాల సంరక్షణకు ప్రత్యేక దృష్టి

ఎఫ్ ఆర్ ఓ రవి మోహన్ బాట్

సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించాలి: ఎఫ్ఆర్ఓ రవి మోహన్




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 22:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ పరిధిలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బీట్ స్టాఫ్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సెక్షన్ల పరిధిలో సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ఎదురవుతున్న సమస్యలపై సమీక్షించారు. సమావేశంలో ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన సెక్షన్ పరిధిలో విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. తమ పరిధిలో అటవీ భూముల ఆక్రమణలు, భూ కబ్జాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా అనుమతులు లేకుండా టేకు చెట్లతో పాటు ఇతర చెట్లను నరికే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డీఎఫ్ఓ ఆదేశాల మేరకు అనుమతి లేకుండా ఎవరూ చెట్లను నరకరాదని, నిబంధనలు ఉల్లంఘించి చెట్లను నరికితే చట్టప్రకారం తగిన శిక్షలు ఉంటాయని ఎఫ్ఆర్ఓ తెలిపారు. వర్షాకాలం ముగిసిన అనంతరం చలికాలంలో అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులు, పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వన్యప్రాణులకు అవసరమైన మంచినీటి వసతి కల్పించడంతో పాటు వేటగాళ్ల నుంచి రక్షణ కల్పించేలా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అటవీ సంపదను కాపాడటంలో సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు కూడా అటవీ సంరక్షణపై అవగాహన కల్పించాలని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ సూచించారు.

# పంటల సర్వే ప్రక్రియను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 22:** ఏర్గట్ల మండలంలో కొనసాగుతున్న పంటల సర్వే ప్రక్రియను మంగళవారం వ్యవసాయ అధికారి వైష్ణవ్, విస్తీర్ణ అధికారి మనిష పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న పంటల సర్వే వివరాలను వారు పరిశీలించి, సర్వే ప్రక్రియపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అన్ని పంటల సర్వేను పూర్తి చేయాలని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సర్వేను పక్కాగా నిర్వహించాలని గ్రామాల వాలంటీర్లను అధికారులు ఆదేశించారు. పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. రైతులు తమ పంటల వివరాల నమోదుకు గ్రామ వాలంటీర్లకు పూర్తి సహకారం అందించాలని వ్యవసాయ అధికారులు కోరారు. సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం ద్వారా పంటల కొనుగోలు సమయంలో ఇబ్బందులు లేకుండా చూడవచ్చని తెలిపారు.

# నాగేంద్రనగర్ లో స్వచ్ఛతా హీ సేవా వారోత్సవాలు




**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** స్వచ్ఛతా హీ సేవా వారోత్సవాల్లో భాగంగా నాగేంద్రనగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సందె రంజిత్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణం ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. పాఠశాల ప్రాంగణంతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాయుతమైన భావన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. "స్వచ్ఛతే సేవ -- పచ్చదనం మన బాధ్యత" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ఏర్గట్ల మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం



**ప్రజాజ్యోతి ,ఏర్గట్ల:** ఏర్గట్ల మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి బీరెల్లి ఆనంద్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠ్యబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు, సృజనాత్మకత, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం, బాధ్యత పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సన్మానించడం మరింత బాధ్యతతో పనిచేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణచారి, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీయూ అధ్యక్షులు కృష్ణప్రసాద్, తపస్ జిల్లా అధ్యక్షులు కిషన్‌రెడ్డి, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌శర్మ, యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గణేష్, శంకర్, తపస్ మండల అధ్యక్షులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచన్పల్లి గరీబ్ నవాజ్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల 15. మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను ఇచ్చిన మున్సిపల్ చైర్మన్ పద్మశారత్ రెడ్డి...



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 22..** బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి ఒకటో వార్డులో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే 15. మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేసిన మున్సిపల్ చైర్మన్ పద్మాశరత్ రెడ్డి మరియు వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి చేతుల మీదుగా మరి కొంతమందికి ప్రొసీడింగ్ కాఫీలను అందజేయడం జరిగింది. ఒకటో వాడు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు ఇందిరమ్మ ఇల్లా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పద్మశారత్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ దాము టౌన్ మాజీ అధ్యక్షుడు పాష మొయినుద్దీన్ హౌసింగ్ డి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్రాల రామకృష్ణ అభిలాష్ ఇంద్రకరణ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రతి నిరుపేదకు ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించడంలో ప్రభుత్వం తనవంతు కృషి చేస్తుందని 1.వార్డు కౌన్సిలర్ లక్ష్మీరావ్ మూర్తి అన్నారు

# అక్టోబర్ 7న అమరావతిలో నూతన మండల కమిటీల జాతీయ సదస్సు

అమరావతికి తరలేందుకు సిరికొండ మండల కమిటీ సిద్ధంగా ఉండాలి: మొట్టల దీపక్ మాదిగ



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అక్టోబర్ 7న అమరావతిలో నిర్వహించనున్న నూతన మండల కమిటీల జాతీయ సదస్సుకు సిరికొండ మండల కమిటీ కూడా సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. సదస్సుకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలందరూ వైట్ షర్ట్, బ్లాక్ ప్యాంట్ డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని నిర్ణయించారు. చిన్న సమావేశం అయినా, పెద్ద కార్యక్రమం అయినా ప్రతి కార్యక్రమంలో డ్రెస్ కోడ్‌ను పాటిస్తూ ఉద్యమ క్రమశిక్షణ, ఐక్యతను చాటాలని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ 32 ఏళ్ల ఉద్యమ చరిత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వితంతువుల పింఛన్లు తదితర ప్రజా సమస్యలపై మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఉద్యమం సాధించిన హక్కులు, విజయాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్ కార్యక్రమాల్లో మరింత ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 2వ తేదీన సిరికొండ మండల కమిటీ ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ, రాబోయే కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ మొట్టల దీపక్ మాదిగ మాట్లాడుతూ, అక్టోబర్ 7న అమరావతిలో జరిగే నూతన మండల కమిటీల జాతీయ సదస్సుకు సిరికొండ మండల కమిటీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని కోరారు. ఉద్యమ క్రమశిక్షణను పాటిస్తూ ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్‌లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొర్రె గణేష్ మాదిగ, అధికార ప్రతినిధి బొడ్డు తిరుపతి మాదిగ, ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల ప్రసాద్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పస్కె లింగం మాదిగ, ఎంఎస్పీ ఉపాధ్యక్షుడు దాసరపు చలపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కొమ్ము సంతోష్ మాదిగ, ఎనుగంటి దిలీప్ మాదిగ, సభ్యుడు తాళ్లపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ శిక్షణ శిబిరానికి రూ.10 వేల విరాళం




**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 22** ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవ్ ఇండోర్ స్టేడియంలో అండర్-20 బాలుర, అండర్-16 బాలికల కబడ్డీ శిక్షణ శిబిరం గత మూడు రోజులుగా కొనసాగుతోంది. జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేసే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం కొత్తపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ మెస్త్రి రూ. 10,000 నగదు సహాయం అందజేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన సత్యనారాయణ మెస్త్రిని ఈ సందర్భంగా క్రీడాకారుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణతో పాటు వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు, క్రీడాభిమానులు సహకరించడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహిస్తే వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాజు కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు అనురాధ, అన్వేష్, కబడ్డీ కోచ్ సాయిలు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్ద మారుతి మందిరం పాలక వర్గ ప్రమాణ స్వీకారం..





**ప్రజా జ్యోతి..బోధన్ సెప్టెంబరు 22:** బోధన్ పట్టణంలోని నర్సి రోడ్ షర్బతి కెనాల్ ఏరియాలో గల శ్రీ పెద్ద మారుతి మందిరం ఆలయ చైర్మన్గ గుండెడి శంకర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఆయనతో పాటు ఆలయ నూతన పాలకవర్గ సభ్యులుగ ఉద్మిర్ సాయిలు ,రాజేంద్ర ప్రసాద్ ,సిరిగిరి మాధవ్ రావు పటేల్ ,జక్కం నరేష్ ,గుంత శంకర్ ,అనసూయ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి నాయకం రాములు,ఎక్స్ ఆఫీసియో మెంబర్ ప్రవీణ్ మహారాజ్ ,సిబ్బంది ,అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు ,బి జె పి నాయకులు ,వీడీసీ సభ్యులు, పట్టణ ప్రముఖులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యులను పలువురు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# స్వర్ణకార గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 22..** బోధన్ పట్టణంలోని పెద్ద మారుతి మందిరం వద్ద గల స్వర్ణకార గణేష్ మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు హనుమాండ్ల చారి,మారుతి మందిరం ఆలయ కమిటీ చైర్మన్ గుండెడి శంకర్, మాధవ్ రావు పటేల్, మల్లేశ్వరం నారాయణాచారి, కందుకూరి సత్యనారాయణ చారి , కాళిదాస్ చారి ,బాలాజీ చారి, అశోక్ చారి, త్రివేణి నాగరాజ్ , సుధాకర్ చారి, కిషోర్ చారి ,రమణాచారి, నాగరాజ్ చారి , మైలారం రాజు చారి, సురేందర్ చారి, శంకర్ చారి, ప్రవీణ్ చారి, ఉమాకాంత్ చారి, రాము చారి,శ్రీనివాస్ చారి ,సందీప్ ,భాస్కర్ చారి , బాలరాజ్ చారి, స్వర్ణకారులు ,మహిళలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 37 మందికి కంటి పరీక్షలు.. 22 మందికి ఆపరేషన్లకు సిఫారసు

లయన్స్ క్లబ్ బీర్కూర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**బీర్కూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 37 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటి ఆపరేషన్ అవసరమైన 22 మందిని బోధన్ లయన్స్ ఆసుపత్రికి వైద్యుల సూచన మేరకు రిఫర్ చేశారు. కంటి వైద్య సహాయకులు రంజిత్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్యం కోసం సూచనలు అందించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు కంటి వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేత్రి కిరణ్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, లయన్ సభ్యులు మేరు భరత్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చొరవతో గోదాం నిర్మాణం



**లింగంపేట్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22.** లింగంపేట్ మండలం షెట్పల్లి గ్రామంలో, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు రైతులకు అవసరమైన నిల్వ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో 30 లక్షల రూపాయల నిధులతో గోదాం నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే మదన్మోహన్ చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.

# క్యాసంపల్లి సర్పంచ్ అడప శ్యామ్ మర్యాదపూర్వక భేటీ



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మంగళవారం ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ డీఎఫ్ఓకు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం, అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గ్రామపంచాయతీ తరపున అటవీశాఖకు సహకారం అందిస్తామని సర్పంచ్ అడప శ్యామ్ తెలిపారు. డీఎఫ్ఓను కలిసిన సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను కూడా ఆయన వివరించినట్లు పేర్కొన్నారు.

# యువత భక్తితో పాటు చదువుల్లో రాణించాలి

-మొదటిపేజీ తరువాయి



యువత సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. యువత మంచి మార్గంలో పయనించినప్పుడే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.
రూరల్ సీఐ శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ పండుగలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. యువత ఐక్యతతో ముందుకు సాగుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను అందరూ కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని, శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు.
అడ్లూర్ ఇండియన్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. యువత ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూమయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోమటిపల్లి రాజు, కౌన్సిలర్ లు గడ్డమీది మహేష్ మోతీలాల్ జాదవ్ కే. సుధాకర్, గంగరాజు, సంజీవ్, కళ్యాణ్, స్వామి, వంశీ, వినయ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పాఠశాలలో ఎస్ఐఆర్ ప్రక్రియ

-- పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం నర్సంపల్లి గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా, అనర్హులైన వివరాలు తొలగించే ప్రక్రియలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారి నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హిమబిందు, బూత్ లెవెల్ ఆఫీసర్స్ సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశీలన

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు, అకాడమిక్ అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 9వ, 10వ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి విద్యాబోధన, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యత, యూనిఫాంలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. అనంతరం పాఠశాలలోని వంటశాల, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో అదనంగా 2 మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పారిశుద్ధ్య సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఎంఈఓ ఎల్లయ్య, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్సీబా రాణి, తహశీల్దార్ హిమబిందు, ఏపీఓ అన్నపూర్ణ, సర్పంచ్ రవి, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవితం పై విసిగించింది వ్యక్తి ఆత్మహత్య

-- ఎస్సై టి.మురళి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** మర్కల్ గ్రామానికి చెందిన గొల్ల రాజయ్య,తండ్రి మల్లయ్య,(60)వృత్తి వ్యవసాయం,గత సంవత్సరం కాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించినప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో తరచూ తీవ్రంగా కలత చెందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.(21) న ఉదయం సుమారు 10:00 గంటలకు వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో అతని ఆచూకీ కోసం వెతకగా, సుమారు 7:00 గంటలకు రాజమ్మ తండా దాటిన అనంతరం అటవీ ప్రాంతంలో టేకు చెట్టుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని వేలాడుతూ ఉన్న రాజయ్యను గుర్తించారు. దీర్ఘకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, ఆ బాధ కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇతరులపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదుదారు తెలిపారు. ఈ మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, సంఘటన పై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ టి. మురళి తెలిపారు.

# రైతులకు పంటలపై భరోసా.. అధిక దిగుబడులే లక్ష్యం.

దైవదర్శనాలతో పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు.
జెఏసి నాయకుడు పోలం విఠల్.



**ఎడపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** రైతులు ఎంతో శ్రమించి సాగు చేస్తున్న పంటలు చీడపీడలు, తెగుళ్ల బారిన పడకుండా, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కలిగి సమృద్ధిగా దిగుబడులు సాధించాలని జెఏసి నాయకుడు పోలం విఠల్ ఆకాంక్షించారు. పంటలు సకాలంలో పండటంతో పాటు రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి, ఠాణాకలాన్ గ్రామాలకు చెందిన రైతులను వేములవాడకు తీసుకెళ్లి శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శింపజేశారు. ఈ సందర్భంగా పోలం విఠల్ మాట్లాడుతూ రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, వారు సాగు చేసిన పంటలకు తగినంత వర్షపాతం లభించి నీటి ఎద్దడి లేకుండా మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం తన స్వంత ఖర్చులతో సుమారు 30 నుంచి 40 మంది రైతులను ధర్మపురి, కొండగట్టు, వేములవాడ పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లి స్వామివార్లను దర్శించుకునేలా చేస్తున్నట్లు తెలిపారు. రైతుల పంటలకు చీడపీడలు సోకకుండా, ఎలాంటి తెగుళ్లు రాకుండా, అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టం వాటిల్లకుండా ఉండాలని ధర్మపురి నరసింహస్వామి, కొండగట్టు అంజన్న, వేములవాడ రాజరాజేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ ఈ ఏడాది పంటలకు అనుకూలంగా వర్షాలు కురవడంతో రైతుల్లో ఆశలు చిగురించాయని అన్నారు. సాగునీటికి ఇబ్బందులు లేకుండా సమృద్ధిగా నీరు అందుబాటులో ఉండి, పంటలు పుష్కలంగా పండాలని, రైతులు పెట్టుబడులకు మించి లాభాలు ఆర్జించి ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతులు అనిల్‌రెడ్డి, పరుశురాం, గాంధారి హనుమంత్‌రెడ్డి, పరిగే సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, అయిటి సాయిరెడ్డి, కట్నపల్లి రాజా గౌడ్, గంగాధర్, గోవూరి శ్రీనివాస్, పరిగే సుమన్, సంతోష్‌రెడ్డి, శ్యామ్, భాస్కర్‌రెడ్డి, రవీందర్, సురేష్, పాల్ద రాజా రెడ్డి, సూర కిషోర్, దిలీప్, మోహన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సత్తా.. రాష్ట్ర స్థాయికి ఎంపిక

ఎంజేపీ బీర్కూర్ విద్యార్థుల క్రీడా ప్రతిభ



**బీర్కూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు క్రీడా రంగంలో సత్తా చాటారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఎంజేపీ విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడు. అలాగే అన్వేష్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మరో విద్యార్థి లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. వీరిద్దరూ హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, కఠినమైన శిక్షణ అందించి వారి ప్రతిభను వెలికితీసిన పీఈటీలు గోపాల్, అమీర్ కృషి, అంకితభావం అభినందనీయమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కే. గోపీచంద్ రాథోడ్, అధ్యాపకులు, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మోడల్ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ - 22(ప్రజా జ్యోతి )** పట్టణంలో ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో మంగళవారం ఎల్లారెడ్డి షీటీం పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్ 100/112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థినులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలపై, సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన కల్పిస్తూ , బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఫేక్ మెసేజ్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్,కేవైసి మోసాలు, వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపలన్నారు.కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 /112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. విద్యార్థినిలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే షీ టీంకు సమాచారం అందించాలని అన్నారు. విద్యార్థినిలు యూనిఫాములను ధరించాలని సూచించారు అసభ్యకరమైన దుస్తులను ధరించరాదని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తోట గాంధీ వైస్ ప్రిన్సిపాల్ అల్తమాష్ జహంగీర్ ఉపాధ్యాయులు ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, సంతోషి, స్వరూప, షీటీం సభ్యులు శ్రీశైలం, సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి సొంతింటి కల సాకారం

**ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్ అరిగే ధర్మతేజ**



**బీర్కూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల సాకారమైంది. గ్రామానికి చెందిన మొద పార్వతి--మొద రాములు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులు పార్వతి--రాములు దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ.. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. కొత్త ఇంట్లో కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌తో పాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం, స్థానిక నాయకులు యామ రాములు, కుమ్మరి సాయిలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్
-- ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** పాఠశాల విద్యార్థులను తరలించే ఆటోలపై కఠిన నిఘా -- అక్రమ ధాబాల తొలగింపునకు చర్యలు జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అటవీ శాఖ జిల్లా అధికారి నీరజ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించడం, ప్రమాదాల సంఖ్యను తగ్గించడం, వాహనదారులు, పాదచారుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.ఎన్‌హెచ్-44పై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, యానిమల్ అండర్‌పాస్‌లు ఎన్‌హెచ్-44పై పాదచారుల భద్రత కోసం అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వన్యప్రాణులు, ఇతర జంతువులు రహదారిని సురక్షితంగా దాటేందుకు అవసరమైన ప్రాంతాల్లో యానిమల్ అండర్‌పాస్‌ల ఏర్పాటుపై చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి, వాటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

**విద్యార్థులను తరలించే ఆటోలపై కఠిన నిఘా..!**

పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోల్లో తరలిస్తున్న ఘటనలపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడింగ్‌కు పాల్పడుతున్న ఆటోలపై రవాణా శాఖ అధికారులు ఇప్పటికే జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.
పాఠశాల సమయాల్లో విద్యార్థులను తరలించే ఆటోలపై నిరంతరం నిఘా కొనసాగించాలని, పరిమితికి మించి విద్యార్థులను తరలించే వాహనాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిమితికి మించి విద్యార్థులను తరలించే ఆటోల్లో తమ పిల్లలను పంపకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161పై అక్రమ ధాబాల తొలగింపు..!**

జాతీయ రహదారుల వెంట అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ ధాబాలపై కూడా సమావేశంలో సమీక్షించారు. ముఖ్యంగా ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161 వెంట ఉన్న అక్రమ ధాబాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్‌హెచ్-161పై ఇప్పటివరకు 42 అక్రమ ధాబాలకు నోటీసులు జారీ చేయగా, 7 ధాబాలకు రహదారి ప్రవేశ మార్గాలను (యాక్సెస్) తొలగించినట్లు అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రహదారి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి వాటిపై తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# 8వ తరగతి వరకు అనుమతి.. 10వ తరగతి వరకు నిర్వహణ!

**నస్రుల్లాబాద్ అభి పాఠశాలపై బీఆర్ఎస్వీ ధర్నా.. అధికారుల తనిఖీతో సీజ్**





**నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ అనుమతులు ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు మాత్రమే ఉండగా, 9, 10వ తరగతులను నిర్వహిస్తున్నారంటూ నస్రుల్లాబాద్‌లోని అభి పాఠశాలపై బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. పాఠశాలకు ఉన్న అనుమతులకు మించి తరగతులు నిర్వహిస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. 9, 10వ తరగతులకు ప్రభుత్వ అనుమతులు లేకున్నా తరగతులు నిర్వహిస్తున్నారని, పాఠశాలపై చర్యలు తీసుకోవడంతో పాటు యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి చందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, జీపీఓ దౌలయ్య పాఠశాలకు చేరుకుని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి తరగతులు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు ఎంఈఓ తెలిపారు. పాఠశాలకు 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని, నిబంధనలకు విరుద్ధంగా 9, 10వ తరగతులు నిర్వహిస్తున్నట్లు తనిఖీలో వెల్లడైందని ఎంఈఓ చందర్ తెలిపారు. దీంతో పాఠశాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యంపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# 7వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -22(ప్రజా జ్యోతి )** పట్టణంలోని 7వ వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ భాగ్యవతి ప్రశాంత్ గౌడ్ ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇచ్చిన హామీ మేరకు 7వ వార్డులోని ముదిరాజ్ సంఘంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. రూ. 5 లక్షల ఎస్.డి.ఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇచ్చిన హామీ మేరకు సంఘ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు పూర్తి స్థాయిలో సహకరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్,మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ కి, మున్సిపల్ కౌన్సిల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాగ్జీవన్, కౌన్సిలర్లు గఫ్ఫార్, చంద్రయ్య, సిద్ధి శ్రీధర్, విద్యాసాగర్,కో అప్షన్ మెంబర్స్ అరుణ, వెంకటేశం, నాయకులు శ్యాం సుందర్, ప్యాలల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రామ్ సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో మహాన్నదానం

**లింబూర్ గ్రామంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు**



**డోంగ్లీ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** డోంగ్లీ మండలంలోని లింబూర్ గ్రామంలో రామ్ సేనా గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలి సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.రామ్ సేనా గణేష్ మండలి సభ్యులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించారు. మహాన్నదాన కార్యక్రమానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మండలి సభ్యులను అభినందించారు. ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని మండలి సభ్యులు తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మత్తు పదార్థాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మత్తు పదార్థాల నిర్మూలన కమిటీ నెలవారీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, అక్రమ రవాణా నివారణ, తనిఖీలు, దాడులు, ప్రజలకు మరియు విద్యార్థులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్షించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు, దాడులను నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనుమానాస్పద ప్రాంతాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోలు, ఇతర వాహనాల్లో తరలించే వారిపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఓవర్‌లోడింగ్‌కు పాల్పడే వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్టీఓ అధికారిని ఆదేశించారు. జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, దరఖాస్తులను స్వీకరించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబపరమైన నష్టాలను విద్యార్థులకు వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడం ఒక్క శాఖ బాధ్యత మాత్రమే కాదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి మత్తు పదార్థాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అటవీ శాఖ అధికారి నీరజ్, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ 11వ అంతర్జాతీయ వారోత్సవాలు

-- డాక్టర్.చైతన్య




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రం లో గల ప్రభుత్వ దవాఖానలో 11 వా అంతర్జాతీయ వారోత్సవాలు నిర్వహించిన ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డా.చైతన్య 11వ అంతర్జాతీయ ఆయుర్వేద వారోత్సవాల్లో భాగంగ రామారెడ్డి ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ లో ఔషధ మొక్కల పెంపకం మరియు హెర్బల్ గార్డెన్ కార్యకలాపాలు నిర్వహించడం కిషోర బాలికల్లో వచ్చే సాధారణ వ్యాధుల గురించి అవగాహన, దినచర్య, యోగా, మెడిటేషన్, వెల్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో డా. చైతన్య ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్, సిబ్బంది శ్రీహరి,శ్రీధర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ వనిత, రజిత, పద్మ, మంజుల, రమాదేవి, విద్యార్థినులు పాల్గొనడం జరిగినది.

# మండల ఎంఆర్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల నూతన అధ్యక్షుడు మోత్రపు ఎల్లయ్య ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అందరు కలిసి నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ అధ్యక్షుడు మోత్రపు ఎల్లయ్య, అధికార ప్రతినిధి ఎర్రాస్ రవి, ప్రధాన కార్యదర్శులు పంగ సాయిలు, బొంపల్లి శేఖర్, ఉపాధ్యక్షులు గిద్ద హనుమాండ్లు, దుబ్బాక దర్శన్, తెడ్డు చిన్నరాజు, కోశాధికారి నాగరి బాలకృష్ణ, కార్యదర్శులు లింగం, డప్పు స్వామి,జోగి పోశయ్య,సుద్దాల బాలరాజు, సహాయ కార్యదర్శిలు రాజలింగం, కర్రెల్ల చిన్న రాజయ్య, కాస్తూరి శైలేష్, ఎనగుర్తి రాజనర్సయ్య, కర్రెం బాలరాజు, కార్యవర్గ సభ్యులు, పంగ రాజనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం

-- అభిలాష్ గౌడ్‌కు కలెక్టర్ అభినందనలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** పాండిచ్చేరిలో సెప్టెంబర్ 16, 2026న నిర్వహించిన 37వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026లో అండర్--16 బాలుర లాంగ్ జంప్ విభాగంలో కామారెడ్డి మైనార్టీ పాఠశాల పూర్వ విద్యార్థి ఏ. అభిలాష్ గౌడ్ రజత పతకం సాధించి నేషనల్ లెవెల్ లో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అభిలాష్ గౌడ్‌ను అభినందించి సన్మానించారు. క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థి క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో డైట్ మరియు స్పోర్ట్స్ మెటీరియల్ కోసం రూ.20,000/- అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీవైఎస్ఓ వెంకటేశ్వర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మైనార్టీ ఆర్ఎల్‌సీ ఎం.ఏ. బషీర్, కామారెడ్డి జిల్లా డీఎండబ్ల్యూఓ ఎం. శశికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ సి. నాగరాజు చారి, పాఠశాల ఎస్ఎల్‌సీ భరత్, పీఈటీ మనోజ్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ టి. శివ గౌడ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జనహిత గణేష్ మండలిలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐ డి ఓ సి)లో ఏర్పాటు చేసిన జనహిత గణేష్ మండలిలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమంలో కలెక్టర్ విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, రైతులు, ఉద్యోగులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని విఘ్నేశ్వరుని ప్రార్థించినట్లు కలెక్టర్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు వెంకట్ రెడ్డి, టీజీవో, అధ్యక్షులు దేవేందర్, సెక్రటరీ సాయి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పునరావాస ప్రయోజనాలపై జిల్లా స్థాయి కమిటీ

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** సరెండర్ అయిన ఎక్స్ట్రిమిస్టులు (లొంగిపోయిన వ్యక్తులకు) పునరావాస ప్రయోజనాలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కామారెడ్డి కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం సరెండర్ అయిన ఎక్స్ట్రిమిస్టులు (లొంగిపోయిన వ్యక్తులకు) ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అందించాల్సిన పునరావాస ప్రయోజనాలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సరెండర్ అయిన ఎక్స్ట్రిమిస్టులు, లొంగిపోయిన వ్యక్తులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అందించాల్సిన పునరావాస ప్రయోజనాలు, అర్హతలు, సంబంధిత అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. నిబంధనల ప్రకారం అర్హులైన లొంగిపోయిన వ్యక్తులకు పునరావాస ప్రయోజనాలు అందేలా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా అర్హతలను పరిశీలించి, సరెండర్ అయి లొంగిపోయిన వ్యక్తులకు అర్హత మేరకు పునరావాస ప్రయోజనాలు అందేలా నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్.వై. గిరి, కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల హక్కుల రక్షణే ప్రభుత్వ ధ్యేయం



**డోంగ్లీ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అట్రాసిటీస్ నిరోధక చట్టం సమర్థవంతమైన అమలుపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, సీఎస్, డీజీపీతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. త్వరితగతిన విచారణ: ఎస్సీ, ఎస్టీ వర్గాలపై వేధింపులు లేదా దాడుల ఫిర్యాదులు వచ్చిన వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. కేసుల దర్యాప్తులో అలసత్వాన్ని ఉపేక్షించబోం.బాధితులకు భరోసా: ప్రభుత్వ పరిహారం, పునరావాసం నిర్ణీత గడువులోగా బాధితులకు చేరేలా పర్యవేక్షించాలి. ప్రత్యేక కోర్టుల బలోపేతం: విచారణలో జాప్యం జరగకుండా ప్రత్యేక సెషన్స్ కోర్టుల పనితీరును వేగవంతం చేయాలి.సమగ్ర అభివృద్ధి: చట్టపరమైన రక్షణతో పాటు విద్య, ఉపాధి రంగాల్లో అట్టడుగు వర్గాలకు సంపూర్ణ ప్రాధాన్యత. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో, భద్రతతో జీవించే వాతావరణాన్ని కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

# కోతుల బెడద తీర్చండి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్రంగా అసంతృప్తి చెందారు. మంగళవారం మండల ఎంపీడీవో కార్యాలయం వద్దకు భారీగా ప్రజలు రావడం జరిగింది. కోతులు రోజురోజుకు మనుషులపై కరవడం గాయాలు చేయడం, ఇళ్లలోకి దూరి నిత్యవసర వస్తువులను ఎత్తుకుపోవడం, రోజురోజుకు ఇబ్బందులు చేస్తున్నాయని విటి పై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి అసంతృప్తి వ్యక్తం చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నూతనంగా డిజిటల్ కార్డులను పంపిణీ చేయాలని మార్గదర్శకాలకు రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ జిపిఓ దుర్గాప్రసాద్, రేషన్ కోట డీలర్ లు ఇద్రిస్,బిట్ట శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ కాలనీలో ప్రత్యేక పూజలు



**డోంగ్లీ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద మంగళవారం ఐదుగురు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించారు. ప్రస్తుతం వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రతి రోజూ ఒక కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రీ ఆధ్వర్యంలో ఐదుగురు జంటలు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు.

# పాముకాటుతో మృతి చెందిన రాజు కుటుంబానికి రూ.10 లక్షల బీమా చెక్కు

ఎస్‌బీఐ బీమా సదుపాయంతో కుటుంబానికి ఆర్థిక భరోసా



**బాన్సువాడ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బాన్సువాడ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వరగంతం రాజు పాముకాటుతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా రూ.10 లక్షల బీమా పరిహారం అందింది. బాన్సువాడ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ రాజు తల్లి భూమవ్వకు రూ.10 లక్షల విలువైన చెక్కును అందజేశారు. సుమారు ఏడాది క్రితం పాముకాటుకు గురైన వరగంతం రాజు మృతి చెందారు. ఆయన ఎస్‌బీఐలో ఖాతా కలిగి ఉండడంతో పాటు బ్యాంకు బీమా సదుపాయాన్ని పొందినట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు బీమా క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకోగా, మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి సహకారంతో క్లెయిమ్ ప్రక్రియ పూర్తయి కుటుంబానికి బీమా మొత్తం అందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీమా పరిహారం అందేలా సహకరించిన మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డికి, ఎస్‌బీఐ బ్యాంకు అధికారులకు రాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబానికి ఈ మొత్తం ఆర్థికంగా కొంత భరోసా కల్పిస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. చెక్కు అందజేత కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు దుబాయ్ సాయిలు, మాసాని శ్రీనివాస్‌రెడ్డి, వడ్ల రాజు, భూమాని సాయిలు తదితరులు పాల్గొని రాజు కుటుంబ సభ్యులకు సానుభూతి, సహకారం తెలిపారు.

# శివపార్వతి గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -22(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణంలో శివ పార్వతి గణేష్ మండలి ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మున్సిపల్ కమిషనర్ జాగ్జీవన్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, పల్యాల రాములు హాజరయ్యారు.
శివ పార్వతి గణేష్ మండలి సభ్యులు జంగం మనోజ్, రోహిత్, విష్ణు, మణి తేజ, విహాన్, మణిదీప్, కె. మణిదీప్, కళ్యాణ్, విగ్నేష్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.

# ఎస్ డి.ఎఫ్ నిధులతో పలు వార్డుల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -22(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎస్.డి.ఎఫ్ నిధులతో పలు వార్డుల్లో అభివృద్ధి పనులు మంగళవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పనులను ప్రారంభించారు.7వ వార్డులో ముదిరాజ్ సంఘం భవనం కోసం రూ. 5 లక్షలతో, 10వ వార్డులోని మదర్సా వద్ద షెడ్డు నిర్మాణం కోసం రూ. 2 లక్షలతో ఈ పనులు చేపట్టారు.మున్సిపల్ ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఎస్.డి.ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నేడు పనులు మొదలు కాగా, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ డీఈఈగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణకు సన్మానం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డి డివిజన్ విద్యుత్ శాఖ డీఈఈగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణకి మర్యాదపూర్వకంగా బీసీ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా కరెంటు స్తంభాలు, పొలాల్లో రైతులకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు ఏడీఈ, ఏఈ, లైన్ మెన్, జేఎల్ఎం లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగమయ్య, సమాచార సంరక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి గోపాలు, బహుజన సమాజ్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మర్లు సాయిబాబు, పట్టణ నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





**పది రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు..**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**గణనాథుడి సన్నిధిలో అన్నప్రసాదం స్వీకరించిన గ్రామ ప్రజలు**

**కామారెడ్డి టౌన్ , సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామంలోని మాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత పది రోజులుగా గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

వినాయక చవితి సందర్భంగా మాల సంఘం ఆధ్వర్యంలో గణనాథుడిని ప్రతిష్ఠించి పది రోజులుగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గణనాథుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గణపతి మండపం వద్ద పది రోజుల పాటు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గణనాథుడిని దర్శించుకున్న అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గ్రామానికి చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ గణపతి విగ్రహానికి కొత్త చిన్న లింగం విగ్రహ దాతగా వ్యవహరించారు. అన్నదాన కార్యక్రమానికి కొత్త రాజు, కొత్త గగన్, కొప్పుల స్వామి, గాయని రాజ్‌కుమార్, కంకంటి సాయిలు, గైన్ నవీన్, సిద్ధం లింగం, బండి అశోక్, రాజేందర్ స్వామి తదితరులు దాతలుగా నిలిచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతల సహకారంతో భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రతి సంవత్సరం గ్రామంలో ఐకమత్యంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గణపతి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా గ్రామ ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. గణపతి ఉత్సవాల సందర్భంగా పది రోజులుగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కూడా విశేష స్పందన లభించింది. భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాల సంఘం సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గణేష్ మండపాలకు నూనె బాటిల్స్ పంపిణీ



**సదాశివనగర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణేష్ మండపాలకు సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన ఏడవ వార్డు సభ్యులు ఆస మంజుల-రాజు గణేష్ మండపాలకు నూనె బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకుని వినాయకుల వద్ద దీపం వెలిగించడానికి మండల కేంద్రంలో ప్రతిష్టించిన 44 మండపాలకు నూనె బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. గణనాథుల ఆశీస్సులు మా కుటుంబ సభ్యులతోపాటు ప్రజల పట్ల భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలంటూ పాడిపంటలు సమృద్ధిగా పండాలంటూ నూనె బాటిల్స్ అందజేసిన మంజుల-రాజు గణనాథుల వద్ద మొక్కులు తీర్చుకున్నారు.

## హాజీపూర్ తాండ గణేష్ లడ్డూ వేలం రూ.25 వేలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 22:(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తాండ గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరకు తాండాకు చెందిన సబావత్ శంకర్ అబ్రూ రూ. 25 వేలకు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు.

లడ్డూను దక్కించుకున్న శంకర్ ను గ్రామ పెద్దలు, యువకులు, గణేష్ మండలి సభ్యులు అభినందించారు. అనంతరం లడ్డూను కుటుంబ సభ్యులతో కలిసి భక్తితో ఇంటికి తీసుకెళ్లారు.

## చౌటపల్లిలో ఘనంగా నవరాత్రి వేడుకలు

**తాండూరు :** తాండూరు మండలం చౌటపల్లి గ్రామపంచాయతీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలు గ్రామస్తులను అలరించాయి. యువత, భక్తులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గణపతి నవరాత్రి వేడుకలు గ్రామ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శాలిగామ బానయ్య, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన శంకర్ ఆర్ఎంపి, వార్డు మెంబర్ రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య, గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ చీమల శంకర్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**భద్రాద్రి కొత్తగూడెం** మణుగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి రెవెన్యూ సిబ్బంది పనితీరును, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రెవెన్యూ అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా వారి సమస్యలపై వెంటనే స్పందించాలని,

## క్యాసంపల్లి తండాలో ఘనంగా గణనాథుని నిమజ్జనం



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వినాయక ఉత్సవాలు ముగియడంతో మంగళవారం గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. యువత డప్పు చప్పుళ్లు, నృత్యాలతో సందడి చేయగా, భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు, యువకులు, చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఊరేగింపు అనంతరం గణనాథుని విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. పది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో నిర్వాహకులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

**-- గ్రామ పాలకవర్గం**



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** గణేష్ నిమజ్జన లో భాగంగా రామారెడ్డి గ్రామ సమీపంలోని పటేల్ చెరువు వద్ద అధికారులు గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎలాంటి ఆవాచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలతో ప్రతి మండపాన్ని పర్యవేక్షించడం జరిగింది. అదేవిధంగా విద్యుత్ అధికారులు ముందస్తుగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్,ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, పాలకవర్గం ప్రతి గణేష్ మండపాన్ని సందర్శించి క్రేన్ సహాయంతో శోభయాత్రకు ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి నిమజ్జన కార్యక్రమానికి భారీగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క నిమజ్జన కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఉమలత, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎస్సై టీ. మురళి, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, జిపిఓ దుర్గాప్రసాద్ లు చెరువు వద్ద నిమజ్జన సమీపాన్ని పర్యవేక్షించడం జరిగింది.

## దన్నూర్ లో పశువైద్య శిబిరం



**డోంగ్లి సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దన్నూర్ సర్పంచ్ జయశ్రీ దేవిదాస్ పటేల్ అన్నారు. మంగళవారం దన్నూరు గ్రామంలో పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ జయశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యులు వినీత్ కుమార్ పశువుల దారులకు అవగాహన కల్పించారు. పశుపోషణ పాలు ఉత్పత్తి, ఏద లక్షణాల గురించి వివరంగా చెప్పారు. గ్రామంలో 47 పశువులకు గర్భకోశ చికిత్సలు, 29 సాధారణ చికిత్సలు, 31 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో హనుమంత్, గోపాల మిత్ర సూపర్వైజర్ బసవరాజ్, గోపాల మిత్రులు నాగనాథ్, పరమేష్, మైత్రి చంద్రశేఖర్, పశువుల దారులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన..

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని శ్రీ సాయి మణికంఠ అపార్ట్‌మెంట్‌లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణనాథునికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలను అపార్ట్‌మెంట్ వాసులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గణనాథునికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి, కుంకుమార్చన చేపట్టారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వినాయకుడి నామస్మరణ, భక్తుల పూజలతో అపార్ట్‌మెంట్ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని అపార్ట్‌మెంట్‌లో ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులందరూ ఐక్యంగా పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వినాయకుని కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి మణికంఠ అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు అజయ్ రావుతో పాటు మల్లారెడ్డి, హరీష్, రాజిరెడ్డి, రాజేశ్వర్, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## వినాయకునికి 120 రకాల నైవేద్యాలు



**సదాశివనగర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని ఇతర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకునికి 120 రకాల నైవేద్యాలు సమర్పించినట్లు ఈతరం యూత్ నిర్వాహకులు తెలిపారు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా 120 రకాల నైవేద్యాలు మహిళలు తయారుచేసి గణనాథుని కి నైవేద్యాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ తరం యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హాజీపూర్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -22(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మాత్తమల్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సచిన్, సావిత్రి ప్రజలకు వివిధ అనారోగ్యాల గురించి అవగాహన కల్పించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు కూడా ఈ క్యాంపులో పాల్గొన్నారు. వైద్య సిబ్బంది అందరికీ సక్రమంగా పరీక్షలు చేసి తగిన సలహాలు ఇచ్చారు. గ్రామంలో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం వల్ల ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందే అవకాశం ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ శివరములు, వార్డు సభ్యులు నరేష్, ఆశవర్కర్లు మంజుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భవానీనగర్‌లో ఘనంగా మహా అన్నదానం

**సూర్యాపేట :** కోదాడపట్టణంలోని భవానీనగర్‌లో మంగళవారం మహా అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులు, స్థానికులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. అన్నదానం మహోన్నతమైన సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భక్తి కార్యక్రమాలతోపాటు ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. భవానీనగర్‌లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదాన్ని అందించారు. దీంతో భవానీనగర్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజలందరినీ ఒకచోట చేర్చి అన్నదానం నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని చాటారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, స్థానిక కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముండ్రా రామారావు, ధరావత్ హాజీ నాయక్, చెరుకూరి ప్రభాకర్ రావు, ఇర్ల రోజా రమణి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి బాడిశ రామారావు, విగ్రదాత తుములూరి సీతారామరాజు, వెంకటరెడ్డి నాగేశ్వరరావు సుదర్శన్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, టి నాగేశ్వరరావు మహేశ్వర్ రెడ్డి లచ్చిరెడ్డి, డి సి వెంకటరెడ్డి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు



## ఎంపీపీ ఎస్ స్కూల్, విద్యార్థులకు షీ టీమ్

# పోక్సో చట్టంపై అవగాహన

**కమాన్ పూర్ :** రామగుండం సి. పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి షీ టీమ్ వారు, సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి గ్రామం లోని ఎంపీపీ ఎస్ స్కూల్, విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, గుడ్ టచ్ బాడ్ టచ్, గురించి విద్యార్థులు తెలియని వారి పట్ల ఎలా ఉండాలి, పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లో ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టి- సేఫ్ ఆప్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ అశోక్ , ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, మౌనిక పాల్గొన్నారు.



## లవర్‌తో ఓయోకు వెళ్లిన యువతి..

## గాయాలతో తెల్లారేసరికల్లా మృతి

**హైదరాబాద్ :** మాదాపూర్ ఏరియాలోని ఓయో హోటల్‌కు వచ్చిన యువతి మృతిచెందడం తీవ్ర కలకలం రేపింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వచ్చిన యువతి ప్రియుడితో కలిసి హోటల్‌లో రూం తీసుకుంది. తెల్లవారేసరికల్లా అనుమానాస్పదరీతిలో చనిపోవడంతో అతడే హత్య చేసి ఉండొచ్చునని పోలీసులు భావిస్తున్నారు. యువతి మృతిపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విశాఖపట్నానికి చెందిన షారన్ నిఖిత టోప్నో (23) అనే యువతి తన లవర్ శ్రీనివాస రవితేజతో హైదరాబాద్‌కు వచ్చింది. సిద్ధిఖీ నగర్ రోడ్ నంబర్-5లోని ఒక ఓయో హోటల్‌కు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు వెళ్లారు. ఆ గదిలోనే యువతి అనుమానాస్పదరీతిలో మృతిచెందారు. మంగళవారం తెల్లవారుజామున కొండాపూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి నుంచి యువతి మృతిపై మాదాపూర్ పోలీసులకు సమాచారం వచ్చింది. యువతి నిఖితను ఆమె లవర్ శ్రీనివాస రవితేజ, హోటల్ సిబ్బంది కలిసి కొండాపూర్ లోని ఆస్పత్రికి తరలించారని పోలీసులకు తెలిపారు. ఆమెను పరీక్షించిన డాక్టర్లు అప్పటికే నిఖిత మృతిచెందినట్లు నిర్ధారించారు. యువతి హోటల్ రూంలో స్పృహ తప్పి పడిపోవడంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే నిఖిత శరీరంపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. యువతి ముఖం, తలపై గాయాలు ఉన్నట్లు గుర్తించడంతో ఆమె ప్రియుడిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. నిఖిత చనిపోయినట్లు తెలియగానే హాస్పిటల్ నుంచి శ్రీనివాస రవితేజ పరారయ్యాడని, అతడే ఈ దారుణానికి పాల్పడ్డాడని ప్రాథమికంగా భావిస్తున్నారు. అనంతరం మాదాపూర్ పోలీసులు సిద్ధిఖ్ నగర్ లోని హోటల్ గదికి వెళ్లి తనిఖీ చేశారు. గదిలోని గోడలు, బెడ్‌షీట్‌లపై రక్తపు మరకలు కనిపించడంతో క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న నిందితుడు శ్రీనివాస రవితేజను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. సాధ్యమైనంత త్వరగా నిందితుడ్ని అరెస్ట్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు

## 25 కిలోల బియ్యం అందజేత

**కమాన్‌పూర్ :**



కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం నవరాత్రి ఉత్సవాలు పూర్తి అవుతున్న సందర్భంగా 25 కిలోల బియ్యాన్ని 23 గణేష్ మండపాలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేయడం జరిగింది. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని దాసరిపల్లె, రాంనగర్, ప్రగతినగర్, యాదవ సంఘం, కేశవనగర్, శివపుత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ ఒక్కొక్క వినాయక మండపానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు అన్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతా భావంతో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో బొంపల్లి రాజయ్య,బుస శ్రీనివాస్, మెరుగు కుమార్ చాట్ల గట్టయ్య, మల్యాల మహేష్, పంజా సాయిరాం గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## రియాల్టర్ ఆత్మహత్య

**హైదరాబాద్ :** నగరంలో సంచలనం సృష్టించిన ఘటనలో, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, హోమ్ ల్యాండ్ గ్రూప్ అధినేత బానాల రాంరెడ్డి (48) ఆత్మహత్య చేసుకున్నారు. పటాన్‌చెరులో చేపట్టాలనుకున్న భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ముందుకు సాగకపోవడం, దానికోసం చేసిన అప్పులు భారంగా మారడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆయన ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారురంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం నెదునూరు గ్రామ శివారులోని ఓ ఫామ్‌హౌస్‌లో బుధవారం ఈ ఘటన వెలుగుచూసింది. రాంరెడ్డి డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో కుటుంబ సభ్యులు ఫామ్‌హౌస్‌కు చేరుకుని, పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంధువు కోడూరు ప్రవీణ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీసులు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 194 కింద కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఇన్ స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు నేతృత్వంలో దర్యాప్తు కొనసాగుతోంది. కందుకూర్‌కు చెందిన రాంరెడ్డి, హైదరాబాద్‌లోని మణికొండ-గచ్చిబౌలి ప్రాంతంలో నివసిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. 2018లో ఆయన పటాన్‌చెరులో సుమారు 250 ఎకరాల్లో ఒక భారీ ప్లాట్ల అభివృద్ధి వెంచర్‌ను చేపట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కోసం భాగస్వాములతో 60:40 లాభాల వాటా ఒప్పందం కుదుర్చుకుని, మార్కెట్‌లో రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు భారీగా అప్పులు చేసినట్లు సమాచారం.అయితే, భూ యజమానులతో చేసుకున్న ఒప్పందాలు చివరి దశకు రాలేదు. రాంరెడ్డి పలుమార్లు కోరినప్పటికీ, కొందరు భూ యజమానులు చట్టపరమైన ఫార్మాలిటీలను పూర్తి చేయడానికి నిరాకరించారు. మరికొందరు ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. “కొంతమంది భూ యజమానులు ఒప్పందం నుంచి వైదొలగాలనుకున్నారు, మరికొందరు పత్రాలపై సంతకాలు చేయడానికి ఇష్టపడలేదు” అని ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు.ఈ క్రమంలో ప్రాజెక్టు నిలిచిపోవడం, అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరగడంతో గత కొన్ని నెలలుగా రాంరెడ్డి తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారని బంధువులు పోలీసులకు వివరించారు.ఆత్మహత్యకు ముందు రాంరెడ్డి ఒక సూసైడ్ నోట్‌తో పాటు, వాయిస్ మెసేజ్‌ను కూడా రికార్డ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందులో తన మరణానికి కారణమైన కొందరి పేర్లను ఆయన ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో రాజకీయ ఒత్తిళ్ల కోణం కూడా ఉన్నట్లు కొన్ని కథనాలు వెలువడినప్పటికీ, పోలీసులు దీనిని అధికారికంగా ధ్రువీకరించలేదు. ప్రధానంగా భూ యజమానులతో వివాదాలు, ఆర్థిక సమస్యల కోణంలోనే దర్యాప్తు సాగుతోంది. పోలీసులు స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లు, సూసైడ్ నోట్ ఆధారంగా అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు.

## వినాయకుడి మెడలో

## నోట్ల దండ చోరీ..


**చాకచక్యంగా పట్టుకున్న యువకులు**

**కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వినాయక చవితి వేడుకల వేళ ఒక ఆసక్తికర ఉదంతం చోటుచేసుకుంది. పట్టణంలోని బద్దిపోచమ్మ వీధిలో జీవైసీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహానికి రూ. 500 నోట్లతో రూపొందించిన రూ.50 వేల విలువైన భారీ నోట్ల దండను నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో అలంకరించారు. అయితే, తెల్లవారుజామున సమయం చూసి అక్కడకు చేరుకున్న ఓ అపరిచిత వ్యక్తి ఆ నోట్ల దండను కాజేశాడు.అయితే, మండపం సమీపంలో ఉన్న యూత్ సభ్యులు ఆ చోరీ యత్నాన్ని వెంటనే గమనించారు. దీంతో భయపడి పారిపోతున్న నిందితుడిని యువకులు వెంబడించి, కొంతదూరంలోనే చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.50 వేల విలువైన నోట్ల దండను స్వాధీనం చేసుకుని, నిందితుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అదుపులోకి తీసుకున్న యువకుడి నేపథ్యంపై విచారణ వేగవంతం చేశారు

## లైన్‌మెన్ రవీందర్ ఇష్టారాజ్యం..

**గ్రామానికి అందుబాటులో ఉండడం లేదంటూ విద్యుత్ డీఈకి ఫిర్యాదు**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**




కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నియమితుడైన లైన్‌మెన్ గ్రామానికి అందుబాటులో ఉండడం లేదని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఆరోపించారు. గ్రామంలో విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తిన సమయంలో లైన్‌మెన్ రవీందర్‌కు ఫోన్ చేసినా స్పందించడం లేదని, గ్రామానికి వచ్చి సమస్యలను పరిశీలించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు మంగళవారం విద్యుత్ శాఖ డీఈని కలిసి లైన్‌మెన్ తీరుపై ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు అందజేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు, విద్యుత్ స్తంభాలు, వైర్లు తదితర సమస్యలు ఏర్పడినప్పుడు సంబంధిత సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలో నిర్వహించే గ్రామ సభలకు సైతం లైన్‌మెన్ హాజరు కావడం లేదని, విద్యుత్ సమస్యలపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విద్యుత్ సిబ్బంది గ్రామానికి తరచూ వచ్చి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరారు. లింగయ్యపల్లి గ్రామంలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరారు. లైన్‌మెన్ రవీందర్ గ్రామాన్ని సందర్శించి విద్యుత్ సమస్యలను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విధులు నిర్వహించేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల ఫిర్యాదుపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు

## గణనాథునికి ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**బీర్కూర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణనాథునికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి, కుంకుమార్చన చేపట్టారు. మహిళలు, చిన్నారులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. గణనాథుని నామస్మరణతో మున్నూరు కాపు సంఘం ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులంతా ఐక్యంగా పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వినాయకుడి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మహిళలు, చిన్నారులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**



కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో గత పది రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు మంగళవారం గణనాథుని నిమజ్జనంతో ఘనంగా ముగిశాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి గత పది రోజులుగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహిస్తూ భక్తులు గణనాథుని సేవలో తరించారు. ఉదయం నుంచే మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో వినాయక మండపం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా నిమజ్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా గణనాథుని శోభాయాత్ర కొనసాగింది. భక్తులు భక్తి గీతాలు ఆలపిస్తూ, గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం నిమజ్జన ప్రదేశానికి చేరుకున్న భక్తులు గణనాథుడికి చివరి పూజలు, హారతి నిర్వహించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. పది రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని వారు పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967